నూతన దంపతులకు వినోద్‌కుమార్ ఆశీస్సులు

కొత్త జంటకు శుభాశీస్సులు అందిస్తున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్

రామడుగు, ఆగస్టు 30: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి కూతురు స్వాతిరెడ్డి వివాహం ఇటీవల జరుగగా, నూతన దంపతులు శుక్రవారం మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్‌ను కరీంనగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్త జంటకు వినోద్‌కుమార్ అభినందనలు తెలుపుతూ, ఆశీస్సులు అందించారు. ఇక్కడ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, రామడుగు సింగిల్‌విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు, పార్టీ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, నాయకులు డా. చెన్నాడి అమిత్‌రావు, గంగాధర సింగిల్‌విండో చైర్మన్ దూలం బాలాగౌడ్, జక్కుల నాగరాజు, సాయికిరణ్, తదితరులు ఉన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

తిమ్మాపూర్ రూరల్, ఆగస్టు 30: కొత్తపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఇనుకొండ జితేందర్ రెడ్డి తండ్రి వెంకట్రాంరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, కుటుంబ సభ్యులను కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు పరామర్శించారు. మృతికి కారణాలు అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, పాశం అశోక్ రెడ్డి తదితరులున్నారు.

చిన్నకోమటిపల్లిలో నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నూతన దంపతులకు శాలువా కప్పుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

ఇల్లందకుంట, ఆగస్టు 30: చిన్నకోమటిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిట్ల సరోజన-నాగయ్య కుమారుడు విజయ్-మౌనికకు ఇటీవల వివాహం జరుగగా, నూతన దంపతులను ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. అలాగే సీతంపేట గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట మాజీ సర్పంచులు కుమారస్వామి, దిలీప్‌రెడ్డి, రాజు, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్, మహేందర్, కుమారస్వామి తదితరులు ఉన్నారు.

హుజూరాబాద్ టౌన్, ఆగస్టు 30: పట్టణంలోని 24వ వార్డు కౌన్సిలర్ కుమారుడి వివాహ వేడుకకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వీణవంక, ఆగస్టు 30: మండల కేంద్రానికి చెందిన పాత్రికేయుడు దాసారపు రాధాకృష్ణ తండ్రి రాజమీరు ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పరామర్శించారు. రాజమీరు మృతికి కారణాలను ఆయన కుమారులు రాజేంద్రప్రసాద్, రాధాకృష్ణను అడిగి తెలుసుకొని వారికి భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి, మాజీ ఉపసర్పంచ్ వోరెం భానుచందర్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు మహేశ్, నాయకులు మధు, కృష్ణ చైతన్య, పులాల మొండయ్య, రాయిశెట్టి సంపత్, నీల పున్నంచందర్, దాసారపు స్వామి, యాసిన్, రాజు, సామ్రాట్ తదితరులున్నారు.

ప్రతి మహిళకు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి

- ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో 50రకాల ఉచిత సేవలు
- శుక్రవారం గ్రామసభలో కలెక్టర్ పమేలా సత్పతి

చిగురుమామిడి, ఆగస్టు 30 : ప్రతి మహిళా మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మండలంలోని చిన్నముల్కనూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మహిళా శిశు సంక్షేమం, ఐసీడీఎస్ సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన శుక్రవారం గ్రామసభకు కలెక్టర్ హాజరై మాట్లాడారు. మహిళలకు స్థానికంగా ఉన్న ఆరోగ్య కేంద్రాల్లో 50 రకాల ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇంగ్లిష్ మీడియంతో కూడిన ప్రాథమిక విద్యను ప్రభుత్వం అందజేస్తున్నదని, ఆరేళ్లలోపు పిల్లల్ని అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలన్నారు. సమస్యలపై మహిళలు నిర్భయంగా మాట్లాడాలని సూచించారు. మహిళలు ఇంకా చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి మార్త సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, జిల్లా పశుసంవర్ధక శాఖ, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, సీడీపీవో శ్రీమతి, ఎంపీడీవో భాజామొయినొద్దీన్, తహసీల్దార్ ముద్దసాని రమేశ్, ఎంపీవో రాజశేఖర్‌రెడ్డి, ఎంఈవో కొమ్మెర శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ కృష్ణ మూర్తి, వైద్యాధికారులు సన్నీల్ల రాజేశ్, మాధురి, డీసీపీవో శాంత, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ సంపత్, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ నాగరాజు, డీహెచ్‌ఈడబ్ల్యూకో ఆర్డినేటరు శ్రీలత, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

చిన్న ముల్కనూర్‌లో గర్భిణికి సీమంతం చేస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

'పది'లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

కమాన్‌చౌరస్తా, ఆగస్టు 30: ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పమేలా సత్పతి హెచ్‌ఎంలను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుల సన్నద్ధత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వంద శాతం ఉత్తీర్ణత సాధించడం కోసం ప్రధానోపాధ్యాయులు ముందు నుంచే ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. కొన్ని పాఠశాలల్లో డైనింగ్ టేబుళ్లను ఉపయోగించడంలేదని, మరికొన్ని పాఠశాలల్లో లైబ్రరీలను స్టోర్ రూమ్‌గా మార్చారని.. వీటిని వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లాలో 23,316 మంది విద్యార్థులకు బూట్లను పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి ఎల్పీజీ ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ, పాఠశాలల్లో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్‌యాదవ్, డీఈవో జనార్దన్, పరీక్షల నిర్వహణ అధికారి అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్, ఆగస్టు 30: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఏఎంసీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పలు సాంకేతిక కారణాల వల్ల కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, త్వరలోనే వారందరికీ రుణ మాఫీ అవుతుందని స్పష్టం చేశారు. ఏఎంసీ నూతన అధ్యక్షుడు మర్రి ఓదెలు, ఉపాధ్యక్షుడు రామిడి తిరుమల్‌రెడ్డి, డైరెక్టర్లతో డీఎంవో ప్రకాశ్ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వరి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, నాయకులు, ఏఎంసీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

శంకరపట్నం, ఆగస్టు 30: కేశవపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ మండలస్థాయి పాఠశాలల స్థాయి అండర్-14, అండర్-17 బాల బాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడోత్సవాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ భాస్కర్, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, పీఈటీలు, క్రీడాకారులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చెత్తను వేర్వేరుగా సేకరించాలి: నగర మున్సిపల్ కమిషనర్

కార్పొరేషన్, ఆగస్టు 30: నగరంలోని స్వచ్ఛ ఆటో కార్మికులు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని నగర మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు. శుక్రవారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. సాయంత్రం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో పారిశుధ్య విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్వచ్ఛ ఆటో డ్రైవర్లకు సంబంధించి ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ వేణుమాధవ్, నగరపాలక అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అభాగ్యులకు అండగా సీఎంఆర్ఎఫ్: ఎమ్మెల్యే మేడిపల్లి

రామడుగు, ఆగస్టు 30 : అనారోగ్యంతో బాధపడేవారు, ప్రమాదంలో గాయపడినవారు, విధి వక్రీకరించి ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లిన అభాగ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తున్నదని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. రామడుగు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన 283 మంది లబ్ధిదారులకు రూ.70లక్షల 70వేల 527 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం రైతవేదిక ఆవరణలో మొక్కను నాటి నీరు పోశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వరి, మాజీ ఎంపీపీ జవ్వాజి హరీశ్, ఎంపీవో శ్రీకాంత్‌కుమార్, ఏపీవో రాధ, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు తిరుపతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

చొప్పదండి, ఆగస్టు 30: పట్టణంలోని ఒకటో వార్డులో రూ. 3 లక్షలతో చేపట్టే డ్రైనేజీ, మున్సిపల్ కార్యాలయంలో పట్టణ ప్రజల సౌకర్యం కోసం రూ.12 లక్షలతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 247 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 57 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మున్సిపల్ వైర్ పర్సన్ గుర్రం నీరజ, వైస్ వైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, తహసీల్దార్ నవీన్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేశ్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్లు కొట్టె అశోక్, కొత్తూరి స్వతంత్ర భారతి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు ముద్దం తిరుపతి, నాయకులు పురం రాజేశం, పెరుమండ్ల గంగయ్య, మునిగాల సుధాకర్, మాపురం రాములు, గుర్రం రమేశ్ పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలో పట్టుబడిన ముగ్గురికి జైలు

రాంనగర్, ఆగస్టు 30 : కరీంనగర్‌లో మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన 25 మందిని కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం కోర్టులో హాజరు పరిచారు. అందులో నుంచి ఒకరికి పది రోజుల జైలు శిక్ష, ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష, మొత్తం రూ.6500 జరిమానా విధించారు. అలాగే మిగతా 23 మందికి రూ.35 వేల జరిమానా విధించారు.

అంగన్‌వాడీ కేంద్రాల సేవలు వినియోగించుకోవాలి

కలెక్టరేట్, ఆగస్టు 30: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను మహిళలు, గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ సూచించారు. శుక్రవారం నగరంలోని కార్ఖానాగడ్డ 1 అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన శుక్రవారం సభకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. మహిళల ఆరోగ్య సంరక్షణ కోసమే శుక్రవారం సభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కేంద్రంలో వండిన ఆహార పదార్థాలు, పిల్లలు, గర్భిణులు, బాలింతలకందించే గుడ్లు పరిశీలించారు. చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఇన్‌చార్జి సీడీపీవో రమాదేవి, సూపర్‌వైజర్ రాజమణి, అంగన్‌వాడీ టీచర్లు నయీమున్నీసా, ఆశ, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను సిద్ధం చేయాలి

గంగాధర, ఆగస్టు 30: గ్రామపంచాయతీల్లో ఓటరు జాబితాను సిద్ధం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ ఆదేశించారు. శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఒకే కుటుంబంలోని ఓట్లు ఒకే వార్డులో, ఒకే పోలింగ్ స్టేషన్లో ఉండేలా చూసుకోవాలన్నారు. సమావేశంలో డీపీవో రవీందర్, తహసీల్దార్ అనుపమ, ఎంపీవో జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు: ఎస్ఈ

ముకరంపుర, ఆగస్టు 30: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటామని ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ అన్నారు. నగరంలోని బ్యాంకు కాలనీ సబ్ స్టేషన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన 12.5ఎంవీఏ పీటీఆర్‌ను ప్రారంభించారు. భవిష్యత్తులో అవసరాలు, లో-వోల్టేజీ సమస్య అధిగమించేందుకు ఉమ్మడి జిల్లాలో మొట్టమొదటి సారిగా 12.5ఎంవీఏ సామర్థ్యం గల పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను రూ.1.28 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నగర అవసరాల దృష్ట్యా అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్‌లో కొత్త సబ్ స్టేషన్ మంజూరైనట్లు తెలిపారు. కాగా, మార్కెఫెడ్, బొమ్మకల్, గీతాభవన్, కొత్తపెల్లి మెడికల్ కాలేజీ ప్రాంతాల్లో కొత్త సబ్ స్టేషన్‌ల కోసం ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈలు రాజం, కాళిదాసు, ఏడీఈలు కిరణ్, నరేందర్, శ్రీనివాస్, జీ శ్రీనివాస్, ఏఈ సంపత్ కుమార్, సిబ్బంది సంపత్, వీరయ్య, నర్సింహారెడ్డి, సూరయ్య, సంతోష్, మోహన్ నాయక్ పాల్గొన్నారు.

పత్తి పంటలో యాజమాన్య పద్ధతులు పాటించాలి: డీఏవో

ఇల్లందకుంట/ జమ్మికుంట, ఆగస్టు 30: పత్తి పంటలో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి సూచించారు. శుక్రవారం ఇల్లందకుంట మండలం వంతడుపుల గ్రామంలో రైతులు సాగు చేసిన పత్తి పంటలను పరిశీలించారు. రైతులకు పలు సూచనలు అందించారు. పంటల నమోదు ప్రక్రియకు సంబంధించి ఏఈవోలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మల్యాలలో రేషన్ కార్డు లేక మూడు విడుతల్లో రుణమాఫీ కాని రైతుల కోసం చేపట్టిన సర్వేపై ఏవో సూర్యనారాయణను అడిగి తెలుసుకున్నారు. శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే జమ్మికుంట సైదాబాద్ గ్రామంలో రేషన్ కార్డు లేక రుణమాఫీ కాని రైతుల కోసం చేపట్టిన సర్వేను జిల్లా వ్యవసాయ అధికారి పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో ఏవోలు సూర్యనారాయణ, ఖాదర్ హుస్సేన్, ఏఈవోలు రాకేశ్, సంపత్, మమత తదితరులు పాల్గొన్నారు.

త్వరలో డ్రగ్ టెస్టులు: ఏసీపీ శ్రీనివాస్‌జీ

శంకరపట్నం, ఆగస్టు 30: మాదకద్రవ్యాలకు అలవాటుపడిన విద్యార్థులు, యువత భవిష్యత్తు అంధకారంగా మారుతుందని హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీ హెచ్చరించారు. శుక్రవారం తాడికల్ హైస్కూల్‌లో డ్రగ్స్ వినియోగం, సైబర్ క్రైమ్స్‌పై విద్యార్థులు, యువత, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్వరలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల మాదిరిగానే ప్రత్యేకంగా డ్రగ్ టెస్టులు నిర్వహించనున్నారని వెల్లడించారు. ఈ పరీక్షల్లో పట్టుబడి కేసులు నమోదైతే భవిష్యత్తులో వారికి కార్పొరేట్, తదితర కంపెనీల్లో ఉద్యోగావకాశాలు కోల్పోనున్నారని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల బారిన పడితే 1930 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. ఇక్కడ హుజూరాబాద్ రూరల్ సీఐ వెంకట్, కేశవపట్నం ఎస్ఐ కే రవి తదితరులు ఉన్నారు.

నేషనల్ క్రికెట్ చాంపియన్‌షిప్‌లో సెయింట్ జార్జ్ విద్యార్థుల ప్రతిభ

కొత్తపల్లి, ఆగస్టు 30: ఢిల్లీలో ఇటీవల నిర్వహించిన 2వ నేషనల్ క్రికెట్ చాంపియన్‌షిప్-2024లో కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ (సీబీఎస్ఈ) పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొని అద్భుత ప్రతిభ చూపారని చైర్మన్ పి. ఫాతిమారెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన మహిమాన్విత్, ధ్రువ సునీల్, సాత్విక్‌రెడ్డి, హర్షవర్ధన్, పార్థు కార్తీకేయ, శ్రీనాథ్, రితీశ్ పోటీల్లో పాల్గొని ప్రశంసాపత్రాలు కైవసం చేసుకున్నారని చెప్పారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ చాటిన విద్యార్థులను, శిక్షణ అందించిన కోచ్‌ను చైర్మన్ అభినందించారు.

ఎల్ఎండీ @ 12టీఎంసీలు

తిమ్మాపూర్, ఆగస్టు 30: లోయర్ మానేర్ జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టంలో సగానికి చేరువైంది. పది రోజులుగా శ్రీ రాజరాజేశ్వర జలాశయం నుంచి ఇన్‌ఫ్లో వస్తుండగా నీటిమట్టం పెరుగుతున్నది. ఎస్సారార్ నుంచి 14600 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా.. 24టీఎంసీల సామర్థ్యం గల ఎల్ఎండీలో ప్రస్తుతం 12టీఎంసీల నీళ్లు అందుబాటులో ఉన్నాయి.

సర్వే నంబర్ 467ను కాపాడాలని రిలే దీక్షలు

జమ్మికుంట, ఆగస్టు 30: పాత మున్సిపల్ సమీపంలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 467ను కాపాడాలంటూ జమ్మికుంట పెసరుబండ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్ కార్యాలయ ఆవరణలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త గుర్రపు మహేంద్రనాథ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండీ అక్బర్ పాషా మాట్లాడుతూ, ఒకప్పుడు ప్రభుత్వ భూమిగా ఉన్న పెసరు బండను కొందరు అధికారులు సర్వేల ద్వారా పట్టా భూమిగా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కాగా, రిలే నిరాహార దీక్షకు మాజీ జడ్పీటీసీ డాక్టర్ శ్రీరాం శ్యాం, తదితరులు మద్దతు పలికారు. పెసరు బండను కాపాడుకునేందుకు ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టేందుకూ వెనుకాడబోమని హెచ్చరించారు.

సమగ్ర నివేదిక అందించాలి: ఆర్డీవో

సర్వే నంబర్ 467కు సంబంధించిన వివాదాన్ని వెంటనే పరిష్కరించాలని, సమగ్ర నివేదిక అందించాలని తహసీల్దార్‌ను హుజూరాబాద్ ఆర్డీవో రమేశ్‌బాబు ఆదేశించారు. శుక్రవారం ఆర్డీవో జమ్మికుంట తహసీల్ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను మాజీ జడ్పీటీసీ డాక్టర్ శ్రీరాం శ్యాం, తదితరులు కలిశారు. ప్రభుత్వ భూమి పెసరు బండను పట్టా భూమిగా మార్చేందుకు కొందరు అధికారులు నివేదిక తయారు చేశారని ఆరోపిస్తూ.. సర్కారు భూమిని కాపాడాలని ఆర్డీవోను కోరారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ, పాత రికార్డులన్నీ పరిశీలించాలని, గతంలో అధికారులు వేసిన కొలతలనూ పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఇక్కడ కాంగ్రెస్, బీజేపీ నాయకులు, తదితరులు ఉన్నారు.

అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో కామర్స్ క్లబ్ ప్రారంభ వేడుకలు

కమాన్‌చౌరస్తా, ఆగస్టు 20: జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో కరస్పాండెంట్ వీ రవీందర్ రెడ్డి అధ్యక్షతన కామర్స్ క్లబ్ ప్రథమ సంవత్సర వేడుకలు నిర్వహించారు. వీటిని శాతవాహన యూనివర్సిటీ కామర్స్ విభాగాధిపతి డాక్టర్ డీ హరికాంత్ ప్రారంభించారు. కామర్స్ క్లబ్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరికాంత్ మాట్లాడుతూ, కామర్స్ క్లబ్ నిర్వహణ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ఆర్థిక అక్షరాస్యతను పెంపొందిస్తుందన్నారు. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, తమ విద్యార్థినులు ఉద్యోగ సృష్టికర్తలుగా, వ్యాపార వ్యవస్థాపకులుగా రాణించేలా తీర్చిదిద్దడం కోసం అల్ఫోర్స్ యాజమాన్యం కామర్స్ క్లబ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, కామర్స్ అధ్యాపకులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

విద్యానగర్, ఆగస్టు 30: సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని కిసాన్ జాగరణ్ అధ్యక్షుడు పి. సుగుణాకర్ రావు తెలిపారు. కరీంనగర్‌లోని కృషి భవన్‌లో శుక్రవారం కిసాన్ జాగరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రగతిశీల రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సేంద్రియ వ్యవసాయ ఎరువులు వాడడం వల్ల పంటల ఉత్పత్తి వ్యయం తగ్గుతుందన్నారు. అశ్విని హోమియో, ఆయుర్వేదిక్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత అశ్విని సుబ్బారావు సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు వారి కంపెనీ ఉత్పత్తి అయిన భూవైద్య (ఎన్‌పీకే) సేంద్రియ ఎరువులు 50 బస్తాలు ప్రగతిశీల రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. అశ్విని హోమియా అండ్ ఆయుర్వేదిక్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ మహేశ్వరి, అశ్విని హోమియో తేలు, పాము కాటు మందులను 100 మంది రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు.

ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు

చొప్పదండి, ఆగస్టు 30: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) మైదానంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ అండర్-14, 17 విభాగాల్లో బాలురకు జరిగిన క్రీడల ఎంపిక పోటీలు విజయవంతంగా ముగిశాయని మండల ఎస్‌జీఎఫ్ సెక్రటరీ కొమురోజు కృష్ణ తెలిపారు. చివరి రోజు ఎంపిక పోటీలను జడ్పీహెచ్ఎస్ (బాలురు)ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. సుమారు 200 మంది విద్యార్థులు ఎంపిక పోటీల్లో పాల్గొన్నారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తామని మండల ఎస్‌జీఎఫ్ సెక్రటరీ తెలిపారు.

ఇంటింటి సర్వే తనిఖీ

కలెక్టరేట్, ఆగస్టు 30 : ఓటరు జాబితా సవరణలో భాగంగా నగరంలోని కోతిరాంపూర్‌లో నిర్వహిస్తున్న బీఎల్‌వోల ఇంటింటి సర్వేను ఆర్డీవో కె.మహేశ్వర్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వే పుస్తకంలో బీఎల్‌వోలు నమోదు చేస్తున్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంటి యజమానితో మాట్లాడి నమోదు చేసిన వివరాలు సరిపోల్చుకున్నారు. ఆయన వెంట ఆర్ఐ శ్రీనివాస్‌తో పాటు బీఎల్‌వోలు కె.స్వరూపారాణి, కె.శ్యామల తదితరులు ఉన్నారు.

రేపు వెలమ సంఘం వార్షిక సమావేశం

తెలంగాణచౌక్, ఆగస్టు 30: నగరంలోని పద్మనాయక కల్యాణ మండపం-2లో సెప్టెంబర్ 1న నిర్వహించనున్న కరీంనగర్ పద్మనాయక వెలమ సంఘం వార్షిక సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని సంఘం ప్రధాన కార్యదర్శి చీటి ప్రకాశ్‌రావు పిలుపునిచ్చారు. ఉదయం 10:30 గంటలకు ప్రారంభంకానున్న సర్వసభ్య సమావేశంలో జిల్లా గౌరవ సభ్యులందరూ పాల్గొనాలని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, ఆగస్టు 30: నగరంలో కొత్త డీటీఆర్ పనులు చేపడుతున్నందున శనివారం ఉదయం 9.30నుంచి 11.30 గంటల వరకు మంకమ్మతోట, పాన్నం కాంప్లెక్స్, శ్రీరామ బుక్ స్టాల్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని టౌన్-2 ఏడీఈ సుధీర్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

హామీలను అమలు చేయాలి

హుజూరాబాద్ టౌన్, ఆగస్టు 30: క